**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.08.2018.**

# <u>తల్లిదండ్రులను కొట్టిన కేసులో కుమారునికి జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్‌లో**నమోదైన క్రైం.నెం.153/2013 సెక్షన్ 341, 324, 323 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, ఆటోనగర్, సి.టి.ఒ కాలనీకి చెందిన వేమూరి కృష్ణ ప్రసాద్(45)కు ఈ రోజు అనగా ది.20.08.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితునకు రూ.1,000 జరిమాన విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, పటమట, టీచర్స్ కాలనీకి చెందిన వేమూరి సుబాష్ చంద్రబోస్(67) ది.21.02.2013వ తేది ఉదయం లాయరు గారి దగ్గర పని చూసుకుని తిరిగి సాయంత్రంమ5.00 గంటలకు ఇంటికి వచ్చి కారుదిగి ఇంటిలోకి వెళ్ళుతుండగా తన రెండవ కుమారుడైన పై నిందితుడు తనను అడ్డగించి గొడవ పడి ఇంటిలోనికి రానియ్యకుండా అడ్డు వచ్చిన తన తల్లినికూడా ప్రక్కకు తోచి రాడ్డుతో తన తలపై కొట్టడం జరిగింది. ఈ క్రమంలో పటమట పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ వసంత బాబు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, ఆటోనగర్, సి.టి.ఒ కాలనీకి చెందిన వేమూరి కృష్ణ ప్రసాద్(45)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున కుమారి సత్యవాణి గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, ఎనిమిది మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ భూపాల్ రెడ్డి గారు, ఈ రోజు అనగా ది.20.08.2018న నిందితునికి రూ.1,000 జరిమాన విధించడం జరిగింది.

---xx---